# పాస్టర్లు చెబుతున్న బైబిల్ లో లేని అజ్ఞానపు సిద్ధాంతాలు.

1) మనం ఇప్పుడు చేసే పాపాల కోసం 2000 సంవత్సరాల క్రితం యేసు చనిపోవడం ఏమిటి?

2) రక్తంతో కడగమేమిటి.?పరిశుద్ధ రక్తం ఏమిటి?

3) పాపులు రక్షించడానికి దేవుడు రావడం ఏమిటి.?

4) ఎన్ని పాపాలైన చేసి యేసు నమ్మితే పరలోకం ఏమిటి?ఎన్నో పుణ్యాలు చేసి యేసు నమ్మకపోతే నరకం ఏమిటి.?

5) యేసు రెండవ రాకడ ఇంకా ఎన్ని సంవత్సరాలుగా చెబుతారు.?

6) ప్రేయర్ ఆయిల్ తో నిజంగా అద్భుతాలు జరిగితే ఇంకా హాస్పిటల్స్ ఎందుకు.?

7) మన పూర్వికులందరికి యేసు తెలియదు.కాబట్టి నరకానికి వెళ్ళారు. అంటే ఏమైనా అర్ధం ఉన్నదా.?

8) అప్పుడే పుట్టిన అభంశుభం తెలియని పసిపిల్లలను కూడా పాపి అంటారు.వాళ్ళు ఏమి పాపం చేసారు.?

9) ప్రతి నిత్యం ఇతర మతాలను దూషించడం.?యేసు నమ్మకున్న ఎన్ని మంచి పనులు చేస్తే అది మురికి గుడ్డలతో సమానం అనడం.?

10) తమ మతం లోకి రాకపోతే ఏలాంటి బంధం అయినా తెంచుకో అనడం (ఇంకా మరెన్నో)

క్రైస్తవ్యం లో ఇలాంటి ఇంకా ఎన్నో ఉన్నాయి. కానీ ఒక్క మాట చెప్పగలను చర్చి కి వెళ్లడం ద్వారా మానసికంగా బలహీనులుగా తయారవుతారు.ఇలాంటి నమ్మడం వళ్ళ మూఢవిశ్వసం.లోకి వెళ్లి రేపటి భారతీయ భవిష్యత్తు అంధకారం లోకి వెళ్లే ప్రమాదం ఉన్నది. బైబిల్ ఒక దైవగ్రంథం అని చెప్పే పాస్టర్లు ఎన్నో వచనాలు సమాజానికి హానికరంగా ఉన్నాయి వాటిలో కొన్ని వివరిస్తాను .

## అసలుసిసలైన బైబిల్ దేవుళ్ళు

### ➤ తల్లితండ్రులను ద్వేషించమన్నది యేసు అయితే నరికి చంపమన్నది. యహోవా. ?

నీ తల్లి కుమారుడేగాని నీ సహోదరుడేగాని నీ కుమా రుడేగాని నీ కుమార్తెయేగాని నీ కౌగిటి భార్యయేగాని నీ ప్రాణస్నేహితుడేగాని భూమియొక్క యీ కొన మొదలుకొని ఆ కొనవరకు నీకు సమీపముగా నుండినను నీకు దూరముగానుండినను, నీ చుట్టునుండు జనముల దేవ తలలో నీవును నీ పితరులును ఎరుగని యితర దేవతలను పూజింతము రమ్మని రహస్యముగా నిన్ను ప్రేరేపించిన యెడల వారి మాటకు సమ్మతింపకూడదు; వారిమాట వినకూడదు. వారిని కటాక్షింపకూడదు; వారియందు జాలి పడకూడదు, వారిని మాటుపరచకూడదు; అవశ్యముగా వారిని చంపవలెను. చంపుటకు నీ జనులందరికి ముందు గాను నీ చెయ్యి మొదట వారిమీద పడవలెను. రాళ్లతో వారిని చావగొట్టవలెను -ద్వితియపదేశకాండం 13:6,7,8,9,10.

ఎవడైనను నా యొద్దకు వచ్చి తన తండ్రిని తల్లిని భార్యను పిల్లలను అన్న దమ్ములను అక్కచెల్లెండ్రను తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే వాడు నా శిష్యుడు కానేరడు -లూకా 14:26

### ➤ స్త్రీలను పసిపిల్లలను చంపమన్న యహోవా మూగజీవులను కూడా కనికరం లేకుండా చంపించిన యహోవా..?

కాబట్టి మీరు పిల్లలలో ప్రతి మగవానిని పురుషసంయోగము ఎరిగిన ప్రతి స్త్రీనిచంపుడి; పురుషసంయోగము ఎరుగని ప్రతి ఆడుపిల్లను మీ నిమిత్తము బ్రతుకనీయుడి - సంఖ్యాకాండం 31:17,18

కాబట్టి నీవు పోయి కనికరింపక అమాలే కీయులను హతము చేయుచు, పురుషులనేమి స్త్రీలనేమి బాలురనేమి పసిపిల్లలనేమి యెద్దులనేమి గొఱ్ఱలనేమి ఒంటెలనేమి గార్దభములనేమి అన్నిటిని హతముచేసి వారికి కలిగినదంతయు బొత్తిగా పాడుచేసి అమాలేకీయు లను నిర్మూలము చేయుమని చెప్పెను. -1సమూయేలు 15:3.

### ➤ నీవు చూచు చండగా నీ భార్యని చేరువకప్పగింతును (అమ్మాయిల బ్రోకర్ లాగా మాట్లాడుతున్న ఇతన్ని దేవుడు అని ఎలా అనాలి.?

నా మాట ఆలకించుము; యెహోవానగు నేను సెలవిచ్చున దేమనగానీ యింటివారి మూలముననే నేను నీకు అపా యము పుట్టింతును; నీవు చూచుచుండగా నేను నీ భార్యలను తీసి నీ చేరువ వానికప్పగించెదను . 2సమూయేలు 12:11

### ➤ యహోవా అజ్ఞ పాటించకుంటే నీ పిల్లల మాంసం మీతో తినిపిస్తాను. (ఇంతకు మించిన దారుణం ప్రపంచంలో ఎక్కడ ఉండదేమో).?

అతి సుకుమారమును కలిగి మృదుత్వముచేతను అతి సుకుమారముచేతను నేలమీద తన అరకాలు మోప తెగింపని స్త్రీ తన కాళ్లమధ్యనుండి పడు మావిని తాను కనబోవు పిల్లలను తాను రహస్యముగా తినవలెనని తన కౌగిటి పెనిమిటి యెడలనైనను తన కుమారుని యెడలనైనను తన కుమార్తె యెడలనైనను కటాక్షము చూపకపోవున -ద్వితియపదేశకాండం 28:57

### ➤ మా యేసు కరుణామయుడు, దయగలవాడు అని చెబుతున్న పాస్టర్లను బైబిల్లో అసలైన వచనాలు.?

నాయందు విశ్వాసముంచు ఈ చిన్నవారిలో నొకని అభ్యంతరపరచువాడెవడో, వాడు మెడకు పెద్ద తిరుగటిరాయి కట్టబడి సముద్రములో పడవేయబడుట వానికి మేలు -మార్కు 9:42

మరియు నేను తమ్మును ఏలు టకు ఇష్టములేని నా శత్రువులను ఇక్కడికి తీసికొనివచ్చి నాయెదుట సంహరించుడని చెప్పెను. -లూకా19:27

### ➤ అన్ని రక్తసంబంధాలు తెంచుకుంటేనే నిత్య పరలోకం అని యేసు చెప్పిన మాట.?

నా నామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్క చెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లి నైనను పిల్లలనైనను భూములనైనను ఇండ్లనైనను విడిచి పెట్టిన ప్రతివాడును నూరురెట్లు పొందును; ఇదిగాక నిత్య జీవమును స్వతంత్రించుకొనును -మత్తయి 19:29

### ➤ యేసుని నమ్మారు కాబట్టి పాములను పట్టుకోమని చెప్పారు మరి పాస్టర్లు పట్టుకుంటారా.?

నమ్మినవారివలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా, నా నామమున దయ్య ములను వెళ్లగొట్టుదురు; క్రొత్త భాషలు మాటలాడుదురు,పాములను ఎత్తి పట్టుకొందురు,మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు, రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను -మార్కు 16:17.18

### ➤ అసలు యేసు భూమి మీదకు ఎందుకు వచ్చాడు.?

నేను భూమిమీద అగ్నివేయ వచ్చితిని; అది ఇదివరకే రగులుకొని మండవలెనని యెంతో కోరుచున్నాను.నేను భూమి మీద సమాధానము కలుగజేయ వచ్చి తినని మీరు తలంచు చున్నారా? కాదు; భేదమునే కలుగ జేయవచ్చితినని మీతో చెప్పుచున్నాను. ఇప్పటినుండి ఒక ఇంటిలో అయిదుగురు వేరుపడి, ఇద్దరికి విరోధ ముగా ముగ్గురును, ముగ్గురికి విరోధముగా యిద్దరును ఉందురు.తండ్రి కుమారునికిని, కుమారుడు తండ్రికిని, తల్లి కుమార్తెకును, కుమార్తె తల్లికిని, అత్త కోడలికిని, కోడలు అత్తకును విరోధులుగా ఉందురని చెప్పెను -లూకా 12:49,51,53

### ➤ అన్యజనులకు సువార్త చెప్పవద్దని యేసు అన్నాడు.?

యేసు ఆ పండ్రెండుమందిని పంపుచు, వారినిచూచి వారికాజ్ఞాపించినదేమనగామీరు అన్యజనుల దారిలోనికి వెళ్లకుడి, సమరయుల యే పట్టణములోనైనను ప్రవేశింప కుడి గాని ఇశ్రాయేలు వంశములోని నశించిన గొఱ్ఱల యొద్దకే వెళ్లుడి.వెళ్లుచుపరలోకరాజ్యము సమీపించి యున్నదని ప్రకటించుడి . - మత్తయి 10:5,6,7

### ➤ యేసు ప్రపంచ మానవాళి కోసం వచ్చాడు. అని చెబుతారు కానీ బైబిల్లో.?

ఆయనఇశ్రాయేలు ఇంటివారై నశించిన గొఱ్ఱలయొద్దకే గాని మరి ఎవరియొద్దకును నేను పంపబడ లేదనెను -మత్తయి 15:24

ఇంకా మరెన్నో ఇవి శాంపిల్ మాత్రమే పూర్తి సమాచారం కోసం Telugu Ex.Christian Youtube Channel ని Subscribe చేసుకోగలరు.